నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
7 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## కల్తీ.. కల్తీ... కల్తీ...
# ఎటుచూసినా కల్తీ..!!



కల్తీ... కల్తీ ...కల్తీ... ఎటు చూసినా కల్తి గాలి కల్తీ,నీరు కల్తీ,పాలు కల్తీ,తినే తిండి కల్తీ, ఉప్పు పప్పు కల్తీ...నెయ్యి కల్తీ,పళ్ళ లో కల్తీ కూరాగాయలలో కల్తీ,అసలు కల్తీ కి కాదేది అనర్హం అన్న చందాన సర్వం కల్తీ చేసేస్తూ ప్రజాల ప్రణాలను హరిస్తేస్తున్నారు కల్తీ బాబులు.అసలు ఇందులో ఏది అసలు ఏది నకిలీ అన్నదే పెద్ద ప్రశ్న? అసలు ప్రకృతి ని ఎలాగో కల్తీ చేసేసారు మానవుడు. అయితే సృష్టిలో కల్తీ లేనిది ఒక్క తల్లి పాలలోనే అంటే అతిశయోక్తి కాదు.ఇది నిజం. అని నమ్మక తప్పదు. తల్లిప్రేమలో నాన్న ప్రేమలో కల్తీ ఉండదు.ప్రియుడి ప్రేమలో.ప్రియురాలి ప్రేమలో కల్తీ ఉండచ్చు. ఇలాంటి తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజానీకం అప్రమత్తం ఎంతో ఆవశ్యం..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- అన్నీ కల్తీ.. అప్రమత్తమే ఆయుధం
- నకిలీ ఏది అసలేది తెలుసుకోవడం కష్టమే
- ఆరోగ్యాన్ని హరిస్తున్న కల్తీ పదార్థాలపై నిఘా ఏది ?
- గాలి, నీరు కూడా కల్తీనే

నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఆహార పదార్థాలలో కల్తీ రాజ్యమేలుతోంది. కల్తీ వ్యవహారాలు సాగుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. దీనికి తగ్గట్లు ప్రజలు సురక్షిత మైన ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కల్తీ ఆహారం పట్ల ఎంతో అప్రమత్తం గా ఉండాలి ప్రజలు నకిలీ ఆహార పదార్థాల బారిన పడకుండా కల్తీ ఆహారాపదార్థాలను ఎలా గుర్తించాలో కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మార్కెట్ లో మనకు లభ్య మయ్యే చాలా రకాల వస్తువులలో కల్తీ కలుస్తోందన్న విషయంతెలుస్తోంది.అందులోనూ అది పండ్లు కావచ్చు, పప్పు దినుసులు కావచ్చు. గోధుమలు, మసాలాలు, పాలు, కూరాగాయలలో రక రకాల రసాయనాలు వాడుతూ వాటిని రూపొందిస్తున్నారు. కల్తీ చేసిన ఆహార పదార్థాలు తినడం వల్ల చాలా ప్రామాదం అని దానివల్ల తీవ్ర నష్టం కలుగుతుందని నిపుణులు స్పష్టం చేసారు.కల్తీ చేసిన పదార్థాలను మనం తెలిసో తెలియకో మిగతా 2వ పేజీలో

## పల్నాడులో
# కుల రాజకీయాలు

- అధికారం చేపట్టేది ఎవరు..?
- నరసరావుపేట పార్లమెంటులో రసవత్తర రాజకీయం
- ఎందరో ప్రముఖులను పార్లమెంటుకు పంపిన నరసరావుపేట

2 లో



లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా నరసరావుపేట నియోజక వర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. వలస రాజకీయ నాయకులకు ఈ నియోజకవర్గం బంగారు బాతు లాంటిది. స్థానికేతరులను పార్లమెంటుకు పంపిస్తున్న ప్రత్యేక నియోజకవర్గం ఇది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గ కుల రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. పోటీలో ఉన్న అభ్యర్థులు పార్టీల పరంగా ప్రచారం చేస్తున్న దానికంటే కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదే ఎక్కువ.

నరసరావుపేట మేజర్ న్యూస్



## రావణాసురుడిని అంతం చేసేందుకే
# భాజపాతో కలిశా

- క్రోసూరు సభలో చంద్రబాబు విమర్శ
- కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్ డి ఏ
- సూపర్ సిక్స్‌తో జీవితాల్లో మార్పు

2 లో



## కల్తీ...కల్తీ...కల్తీ... ఎటు చూసినా కల్తీ..!!

(మొదటి పేజీ తరువాయి)

తింటే వాంతులు.లివర్ కిడ్నీ,ఉదర సంబంధిత రోగాలు,వస్తే తీవ్ర ప్రభావం ఉటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ మంది వ్యాపారం ఆహార పదార్థాలలో కల్తీ చేసేటప్పుడు అసలుకి, నకిలీకి, తేడా తెలియనీ పదార్థాలను కలుపుతుంటారు.ఇలాంటి సమస్యనుండి రక్షణ పొందాలంటే అసలు నకిలీ వస్తువులను గుర్తించాలి.వాటిని గురించి తెలుసుకోవడం అత్యవసరం. ప్రజలు నిత్యం వాడే కొన్ని పదార్థాల గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం. పదార్థాల్లో కల్తీ ఉంటే ఎలా తెలుసుకోవాలో చూద్దాం.

**కల్తీ పాలను ఎలాగుర్తించాలి?**

పాలలో కేవలం నీళ్ళు మాత్రమే కలవడం లేదు.పాలను చిక్కగా చేసేందుకు దీనిలో డిటర్జెంట్,లేదా సింథటిక్,పాలు గుర్తించాలంటే 1/2 కప్పులో తక్కువ నీళ్ళు కలపండి.ఇందులో నురుగు వచ్చిందంటే ఇందులో డిటర్జెంట్ కలిపి నట్లే.సింథటిక్ పాలు గుర్తించాలంటే పాలను వేళ్ళ మధ్యలో రాయడం ద్వారా అది సబ్బు లాగా కనిపిస్తుంది.అలా పాల కల్తీని గుర్తించవచ్చు. మరీ కృత్రిమ పాల వ్యాపారం లో కొత్త కొత్త పద్ధతులు అవలం బిస్తున్నారు. వ్యవసాయం లో వాడే యూరియాఎరువులు, ఫెవికాల్ కలిపి పాల కల్తీకి పాల్పడుతున్నారు.

**పసుపు కల్తీ ఇలా గుర్తించవచ్చు**

ఒక గ్లాసు నీరు తీసుకోండి.అందులో కొంచం పసుపు పొడి కలపండి ఒక వేళనీటి రంగు పసుపు రంగులోకి మారుతుంది.పసుపు గ్లాసు కింది భాగానికి చేరుకుతుంది.కల్తీ ఉన్న పసుపు రంగు నీటిలోకి మారుతుంది.ఆనీళ్ళు పసుపు పచ్చరంగులో ఉంటుందని గుర్తించండి.

**కల్తీ పండ్లను ఇలా పసి కట్టండి**

పండ్లు, కూరగాయలలో అన్నిటికన్నా ఎక్కువ కల్తీ జరుగుతుంది.ముఖ్యంగా మనం తినే యాపిల్ పండు బాగా మెరుస్తూ ఉంటుంది.అలా మెరిసేందుకు మైనం లేదా ఇతర వేజిలేన్రసయనాలు రాయడం వల్ల ఇదినిజమో కాదో తెలుసు కోడానికి మీ వద్ద ఉన్న చాకును మెల్లగా దించండి.గట్టిగా ఉంటె చాకు త్వరగా దిగదు అంతకు ముందే అప్పటికే కొన్ని రకాల వేజిలేన్ మైనం రాయడం వల్ల మెత్తగా ఉండడం వల్ల చాకు త్వరగా దిగుతుంది.

**నకిలీ నల్ల మిరియాలు..**

మనం తీసుకునే ఆహారంలో ముఖ్యమైన దినుసులలో ముఖ్య మైనవి మిరియాలు లేదా నల్ల మిరియాలు అంటారు.దీనిని కల్తీ కోవలోకి చేర్చిన ఘనత మనవాళ్ళదే. నకిలీ నల్ల మిరియాల ను ఎలా గుర్తించాలి ముఖ్యంగా బొప్పాయి పండులోని గింజలు నల్ల మిరియాలలో కలపడం వల్ల అసలు మిరియాలు నకిలీ మిరియాలకు తేడా తేలియదు.అసలు నకిలీ మిరియాల లో ఉన్న తేడా గుర్తించాలంటే. ఒక గ్లాసులో నీళ్ళు తీసుకుని అందులో నల్ల మిరియాలు వేయండి. 3 లేదా 4 నిమిషాల తరువాత బొప్పాయి గింజలు తేలిపోతాయి. అన్ని నల్ల మిరియాలు అయితే గ్లాసు అడుగున ఉంటాయి.

**నకిలీ నెయ్యిని గుర్తించడం ఎలా?**

కల్తీ లేని నెయ్యి సహజంగా పూస పూస గా ఉంటుంది.మంచి సువాసన వస్తూ ఉంటుంది. దీనిని కల్తి చేసేందుకు బంగాళా దుంప పేస్ట్,లేదా అరారోట్ లేదా రీ ఫైండ్ నూనె డాల్డా ను కలిపి నెయ్యిగా అమ్ముతూ ఉంటారు.ఇటీవలి కాలం లో జంతువుల కలేబరాల నుండి సైతం తీసిన నేతిని కల్తి చేసి మార్కెట్లో అమ్ముతున్నట్లు తెలుస్తోంది.కాగా స్వచ్చమైన అవ్వునేయ్యి లేదా కల్తీ నెయ్యి ని గుర్తించాలంటే నెయ్యిలో అయడిన్ సొల్యూషన్ కలపండి.దీనిరంగు నీలి రంగులోకి మారుతుంది అందులో గంజి పొడి కలిపి నట్లుగా తెలుస్తుంది.

**నకిలీ కారం గుర్తించడం ఎలా?**

అసలైన ఎర్రటి కారం గుర్తించాలంటే ఒక గ్లాసు నీళ్ళలో మిర్చి పొడిని కలపండి.ఎర్రటి మిర్చి పౌడర్ నీటిలో తేలితే అది నకిలీది కాదని.ఒకవేళ నీలాలో మునిగి పోతే ఆ మిర్చి పొడి కల్తీది నకిలీదిగా భావించాలి.

నకిలీ ఇంగువను గుర్తించడం ఎలా..

నకిలీ ఇంగువకూడా నకిలీ నెయ్యి నూనె వేడిలో వేసినప్పుడు కొంత ఎర్రగా మారుతుంది.అది నకిలీ ఇంగువగాచెప్పవచ్చు.మరో పద్ధతిలో ఇంగువను కాల్చినప్పుడుఅంటుకుంటుంది.నిప్పుత్వరగాఅంటుకుంటుంది.అది నకిలీది కాదనిఅర్థం. నకిలీ ఇంగువ అంటుకోదు. ఈ విధంగా నకిలీ అసిలీ ఇంగువను అర్థం చేసుకోవచ్చు.

**అసలైన కోవా ఇది..**

హిందీలో దీనిని మావా అని అంటారు అంటే మనం స్వీట్స్‌లో వాడే కోవా,కలాకండ్, రసగుల్లా,గులాబ్ జాం,కోవా కజ్జి కాయి వంటివి తయారు చేసేందుకు వాడతారు. కోవాలో అసిలి నకిలీ కివా ఎదో గుర్తించడం కష్టం. అసలు కోవా తెల్లగా ఉంటుందని.మరోరకం కోవా కొంచం పసుపు పచ్చటి రంగులో ఉంటుందని అది కల్తీ కోవాగాపేర్కొన్నారు.దీనితో పాటు చేతిలో నలపడం ద్వారా అసలైన కోవాచేతినివిదిచిపెడుతుంది.నకిలీ కోవా అయితే చేతిని అంటి పెట్టుకుని ఉంటుంది.

**నకిలీ తేనే...**

ఈ రోజుల్లో తేనె పేరుతో ప్రజలు తీవ్రంగా మోసపోతున్నారు. ముఖ్యంగా పుట్టతేనే అంటూ గిరిజన ఏ జేన్సీ ప్రాంతాలలో తేనెలో బెల్లం కలిపి అమేస్తున్నట్లు తెలుస్తోంది. అసలు తేనె నకిలీధా అసలైన తేనెను గుర్తించడం అవసరం.ఒక గ్లాసు నీళ్ళలో ఒక చంచా తేనే కలపండి మీరు వేసిన తేనె నీటిలో అలాగే ఉండి పోతే అది స్వాచమైన తేనె అని అటు ఇటు కదులుతూ నీటిలో కరిగి పోయే తేనెను నకిలీ తేనెగా గుర్తించారు.ఆ రకంగా మీరు తీసుకునే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండకుంటే మీరు అనారోగ్యం పాలు కావడం ఖాయం. కల్తీ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# పల్నాడు జిల్లాలో కుల రాజకీయాలు

**నరసరావుపేట మేజర్ న్యూస్**

నరసరావుపేట లోక్ సభ నియోజకవర్గంలో ప్రస్తుత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫు నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ తరఫునుంచి అనిల్ కుమార్ యాదవ్ పోటీలో ఉన్నారు. వీరిద్దరూ స్థానికేతరులే. ఇద్దరు వ్యవహార శైలిని ఒకసారి పరిశీలిస్తే లావు శ్రీకృష్ణదేవరాయలు సౌమ్యుడిగా , అందరినీ కలుపుకుపోయే వ్యక్తిగా, అభివృద్ధి కాంక్షకుడిగా కనిపిస్తారు. అనిల్ కుమార్ యాదవ్ వ్యవహార శైలిని పరిశీలిస్తే ప్రతిపక్ష నాయకులు పై విరుసుకు పడటం, ఏది పడితే అది మాట్లాడటం, ఎదురుదాడికి దిగటం వంటి ప్రత్యేకతలతో కనిపిస్తారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గాన్ని బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని భావించారు. ఈ కారణాల చేతనే అదే పార్టీలో ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వైసిపి అభిప్రాయం ప్రకారం పల్నాడు జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని అనుకుంటే లోక్సభ నియోజకవర్గంలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు అసెంబ్లీ టికెట్లు కేటాయించి ఉండవచ్చు. కనీసం గురజాల నియోజకవర్గంలో ఉన్న సీనియర్ నాయకుడు జంగా కృష్ణమూర్తికి అయినా గురజాల టికెట్ ఇచ్చి ఉండవచ్చు. కానీ అలా చేయలేదు. ఆ పార్టీ పైకి బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కాంక్షతో ఎంపీ సీటును బీసీకి కేటాయించామని చెప్పుకున్నప్పటికీ కుల సమీకరణలో భాగంగానే కమ్మ సామాజిక వర్గానికి చెందిన లావు శ్రీకృష్ణదేవరాయలను పార్టీ నుంచి బయటికి పంపించాలనే ఉద్దేశంతో చేసిన మార్పుల్లో భాగమేననే ప్రచారం నియోజకవర్గంలో జరిగింది.

**ఎక్కువసార్లు కాంగ్రెస్ హవా**

నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గంలో 17,12,829 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 2 లక్షల ఓటర్లు బీసీ సామాజిక వర్గానికి చెందినవని, అనిల్ కుమార్ యాదవ్ గెలుపుకు ఈ ఓటర్లు ప్రభావితం చేస్తారని వైసిపి అభిప్రాయంగా ఉంది. నరసరావుపేట లోక్ సభ నియోజకవర్గం చరిత్రను గమనిస్తే.. 1952లో తొలి ఎన్నికలు జరిగిన నాటి నుంచి 1984 వరకు కాంగ్రెస్ విజయం సాధించింది. 1984 ఎన్నిల్లో టీడీపీ అభ్యర్థి కాటూరి నారాయణస్వామి ఎంపీగా విజయం సాధించారు. ఆ తర్వాత 1989లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ హవా కొనసాగింది.. కాసు కృష్ణారెడ్డి ఎంపీగా విజయం సాధించారు. మళ్లీ 1996లో టీడీపీ అభ్యర్థి కోట సైదయ్య గెలవగా.. 1998లో కొణిజేటి రోశయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా గెలిచారు. మళ్లీ 2009 వరకు కాంగ్రెస్ హవా కొనసాగింది.. 1999లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి, 2004లో మేకపాటి రాజమోహన రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీలగా విజయం సాధించారు.

2009లో టీడీపీ అభ్యర్థి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి గెలిచారు.. 2014లో టీడీపీ నుంచి రాయపాటి సాంబశివరావు విజయాన్ని అందుకున్నారు. 2019లో మాత్రం వైఎస్సార్సీపీ నుంచి లావు శ్రీకృష్ణ దేవరాయలు గెలుపొందారు. అంటే మొత్తం 17సార్లు ఎన్నికలు జరిగితే.. 10సార్లు కాంగ్రెస్, టీడీపీ నాలుగుసార్లు విజయం సాధించింది. రెండుసార్లు ఇండిపెండెంట్లు, ఒకసారి వైస్సార్సీపీకి విజయాలు దక్కాయి.

2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గం నుంచి వైఎస్సార్సీపీకి చెందిన లావు శ్రీకృష్ణ దేవరాయలు ఘన విజయాన్ని అందుకున్నారు. ఎలాంటి రాజకీయ అనుభవం లేకపోయినా.. ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసినా ఏకంగా లక్షా 50వేలకుపై ఓట్ల మెజార్టీతో గెలిచారు. ప్రస్తుతం లోక్సభ ఎన్నికల బరిలో నిలిచి హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరో పక్క అనిల్ కుమార్ యాదవ్ ప్రచారం కూడా ఊపందుకుంది.

# రావణాసురుడిని అంతం చేసేందుకే భాజపాతో కలిశా

**పెదకూరపాడు, మేజర్ న్యూస్**

కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్న సదుద్దేశంతో భాజపాతో పొత్తు పెట్టుకున్నామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కలిసింది రాష్ట్రం కోసమేనని చెప్పారు. పల్నాడు జిల్లా క్రోసూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రావణాసురుడిని చంపేందుకు వానర సైన్యమంతా కలిసిందన్నారు. "రాముడు దేవుడైనప్పటికీ.. వానరులతో కలిసి పోరాడారు. రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే భాజపాతో కలిశాం. ఈ దోపిడీ దొంగలు కృష్ణా నది మీదనే రోడ్డు వేశారు. ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక ఇస్తాం. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అరాచకాలు జరిగాయి. ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. ముస్లిం మహిళలు, బాలికలను వైకాపా నేతలు వేధించారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అలాగే ఉంటాయని హామీ ఇస్తున్నా. 2014లోనూ భాజపాతో తెదేపా కలిసే ఉంది. 2014-2019 మధ్య ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా? రాష్ట్రంలో ముస్లింల రక్షణకు నేను హామీ ఇస్తున్నా. జాబు కావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. ఏపీ నుంచి ఎంతోమంది అమెరికాకు వెళ్లారు. తెలుగువాళ్లు అమెరికా వెళ్లేలా ఫౌండేషన్ వేసింది ఎవరు? పోలవరం ప్రాజెక్టును నేనే 72 శాతం పూర్తి చేశాను. ఈ ఐదేళ్లలో పోలవరం మిగతా పనులు ఏమాత్రం చేయలేదు. యువత కంటే నా ఆలోచనలు 20 ఏళ్లు ముందుంటాయి. ఆనాడు నేను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉంది. తెదేపా అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తా. తెదేపా గెలిస్తే.. పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటుచేస్తా" అని చంద్రబాబు అన్నారు.

**సూపర్ సిక్స్‌తో జీవితాల్లో మార్పు**

రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీయేను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెదేపా. కొరియా నుంచి ఏపీకి కియా సంస్థ తీసుకొచ్చా. అమరరాజా కంపెనీని వేధిస్తే అది తెలంగాణకు వెళ్లిపోయింది. తెదేపా అమలుచేసే సూపర్ సిక్స్‌తో మీ జీవితాలు మారతాయి. తల్లికి వందనం కింద మహిళలకు ఏడాదికి రూ. 15వేలు ఇస్తాం. కుటుంబంలో ఎంతమంది ఉన్నా.. అందరికీ ఈ పథకం వర్తింపజేస్తాం. పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తాం. ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తాం. జగన్ రూ. 10 ఇచ్చి రూ. 100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు. ఇంతమంది సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఇవ్వలేరా? ఎన్డీయే గెలిస్తే.. రూ. 4వేల పింఛన్ ఇస్తాం" అని చంద్రబాబు అన్నారు.

**తల్లి కాంగ్రెస్.. పిల్ల కాంగ్రెస్.. ఓ నాటకం**

తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయి. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పారు. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారు. పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోంది. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారు" అని చంద్రబాబు అన్నారు.

# వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరిస్తాం

## చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'చాలామంది నాయకులు రాజకీయాల్లో పెట్టిన ఖర్చును ఎన్నికల తర్వాత వ్యాపారస్తులపై మోపుతుంటారు. మాకు అలాంటి అవసరం లేదు. చిన్నచిన్న వ్యాపారులు పడే ఇబ్బందులకు పరిష్కారం చూపిస్తాం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో శనివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో డాక్టర్ పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ అయితే వ్యాపారస్తులు లేదా సహజ వనరులే లక్ష్యంగా కొందరు రాజకీయ నాయకులు దండుకుంటున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరూ ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, అండగా ఉంటామని హామీ



ఇచ్చారు. అనంతరం గుంటూరు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ వన్ టౌన్ లో ప్రశాంతంగా జీవించే వ్యాపారస్తుల ఆస్తులను కొందరు నాయకులు కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఒక చేతకాని దద్దమ్మ పాలనలో గుంటూరు ప్రజల అవస్థలు పడుతున్నారు అన్నారు. పెమ్మసాని గారి అడుగుజాడల్లో నడుస్తూ పెద్దవారికి తమ్ముడిగా చిన్నవారికి అనగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ అందరి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తాను అని చెప్పారు. రాజకీయాల్లో తానేమి సంపాదించాలని ఉద్దేశంతో రాలేదని సేవ చేయాలని ఉద్దేశంతో వచ్చానని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్(బాబు), గుంటూరు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఆతుకూరి ఆంజనేయులు, మిర్చి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠుడు చూపిన మార్గంలోనే పయనిస్తా - మాజీ మంత్రి డొక్కా



తుళ్లూరు మేజర్ న్యూస్ : దేవదేవుడు మహిమాన్వితుడు రాజధాని అమరావతిలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి చూపిన మార్గంలోని పయనిస్తానని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ప్రతి శనివారం గుంటూరు పార్లమెంటరీ వైసిపి అధ్యక్షుడు మాజీ మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆలయానికి వచ్చి దేవదేవుడైన వెంకటేశ్వర స్వామిని ఆరాధిస్తారు, కొలుస్తారు .దానిలో భాగంగా శనివారం వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేక రులతో మాట్లాడుతూ ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తుల కు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అధికారులతో మాట్లా డినట్లు వివరించారు. 5000 మందికి పైగా అన్నదానాన్ని ఏర్పాట్లు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు అమరావ తిలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి ఎంతో మహిమాన్వితుడని రాష్ట్రంలో ఉన్న భక్తకోటి ఆయనను దర్శించుకుని కరుణాకటాక్షాలు పొందాలని సూచించారు. అంతేకాకుండా ఉగాది పండుగ సందర్భంగా భక్తులకు అన్ని విధాలుగా ఎటువంటి సమస్యలు లేకుండా ఏర్పాటు చేస్తు న్నట్లు ఆలయ నిర్వాహకులతో మాట్లాడమని అన్నారు .అన్నదాన కార్యక్రమంకు ఆర్థిక స్తోమత కలిగిన భక్తులు సహాయ సహకారాలు అందిం చాలని విజ్ఞప్తి చేశారు. ఆయన అనుగ్రహిస్తే సకల సౌభాగ్యాలు లభిస్తాయని తెలిపారు ప్రస్తుత రాజకీయాలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం గా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఏ మార్గంలో పయనించాలని సూచిస్తే అదే మార్గంలో నడుస్తానని నర్మగర్భంగా సమాధానమిచ ్చారు .పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొంటు న్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నేతలు భోగినేని అప్పారావు, నాయుడు నాగేశ్వరరావు, మాదల వెంగల్ రెడ్డి జమ్మల శ్రీనివాసరావు, గంజి మాల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



పెదకాకాని మేజర్ న్యూస్ :మహిళలు అన్ని రంగాలలో రాణించి ముందు వరుసలో ఉండాలని భవాని మహిళా మండలి ట్రస్ట్ చైర్మన్ పాముల పాటి పద్మావతి పేర్కొన్నారు శనివారం మండల కేంద్రమైన పెదకాకానిలో భవాని మహిళా మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సర్టిఫికెట్ల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు తగిన ప్రాధాన్యం లభించే వరకు మహిళలు విద్యతో పాటు అని రంగాలలో ముందుండాలని కోరారు భవాని మహిళా మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళ అభ్యుదయం కోసం మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మహిళలకు టైలరింగ్ కంప్యూటర్ అల్లికలు వంటి కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం మహిళలు ఆత్మ ధైర్యంగా జీవించడం కోసం ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు పెదకాకాని మండల పరిధిలోని మహిళలకు అన్ని విధాలుగా భరోసా కల్పించడం కోసం మహిళల్లో చైతన్య నింపడం కోసం భవాని మహిళా మండలి ఎల్లప్పుడు ముందుంటుందని ఆమె అన్నారు సామాజిక సేవా కార్య కర్త అయిన నాగండ్ల సామ్రాజ్యం స్థాపించిన భవాని మహిళా మండలి పలు సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తుందని ఆమె అన్నారు

# మాచర్ల నారాయణ స్కూల్‌లో ఫీజు బ్యాలెన్స్ ఉన్నదని పరీక్ష రాయనివ్వని యాజమాన్యం




మాచర్ల మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని రామ టాకీస్ థియేటర్ పక్కన ఉన్న నారాయణ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న ఎం. హెప్సిబాకు చివరిఫీజు బకాయి ఉందని ఫైనల్ ఎగ్జామ్స్ శనివారం ప్రారంభం కాగా ఆ పరీక్షకు సదరు విద్యార్థినిని రాయనివ్వకుం డా పాఠశాల యాజమ ాన్యం దూరంగా ఉంచారు. తోటి విద్యార్థు లందరూ. పరీక్షలు రాస్తున్నప్పటికీ మమ్ములను ఒక గదిలో కూర్చో బెట్టి బుక్స్ తీసుకొని చదువుకోండి అని చెప్పి మాకు మాత్రం పరీక్ష పెట్టలేదన్నారు. దీంతో హెప్సిబా తనకు పరీక్ష పెట్టలేదని పేరెంట్స్ కు చెప్పడంతో మూడు రోజుల క్రితమే పాఠశాల నుండి ఫీజు కట్టాలని ఫోన్ చేసి చెప్పడంతో వెళ్లి కట్టానని మరో ఐదు వేల రూపాయలు మాత్రమే కట్టవలసి ఉందన్నారు .ఇంత మాత్రానికే విద్యార్థులను పరీక్ష రాయనివ ్వకుండా ఉండటం బాధాకరమన్నారు. వేలకు వేలు ఫీజులు కట్టి పిల్లల్ని కష్టపడి చదివించుకుంటు న్నప్పటికీ చివరలో పరీక్షలు రాయనివ్వకుం డా ఇలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదని తల్లిదండ్రులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. అం దరు విద్యార్థులను పరీక్ష రాయించి ఫీజు బకాయి ఉందనే కారణంతో పరీక్ష రాయనివ్వక పోవడంతో విద్యార్థులు ఆత్మ నూన్యతకు గురయ్యే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల నిబంధనలను తుంగలో తొక్కి మూడవ తరగతికి రూ.23000 ఫీజు వసూలు చేస్తూ పేద తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రార్ధనా మందిర ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిన్నెల్లి



మేజర్ న్యూస్ –దుర్గి: దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాదించు వారు ఆత్మతోను సత్యంతోను జీవంతోను ఆరాదించాలని మాచర్ల శాసనసభ్యులు ,ప్ర భుత్వ విఫ్ పల్నాడు జిల్లా అభివృద్ధి మండల చైర్మన్ పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి అన్నారుదుర్గి మండలం ధర్మవరం గ్రామంలో రజక బజారులో నూతనం గా నిర్మించిన మెస్సియా ప్రార్ధనా మందిర ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమానికి బ్రదర్ గుళ్ళపల్లి వీరస్వామి సారధ్యం వహించారు. వీరస్వామి మాట్లాడుతూ లోక పాపములను మోసుకొని పోవు దేవుని గొర్రె పిల్ల యేసేనని ప్రతి ఒక్కరూ నమ్మి ఆయన చూపించిన ప్రేమ,దయ ,కరుణ మార్గం లో పయనించాలని హితవు పలికారు. అంతే కాదు ప్రతి క్రైస్తవ కుటుంబ సభ్యులు ప్రార్ధనా శక్తి కలిగి జీవించాల న్నారు. తొలుత ఎమ్మె ల్యేపిఆర్కే ను క్రైస్తవ సోదరులు వైసిపి నాయకులు సాద రంగా స్వాగతించారు. ప్రతిష్టా మహోత్సవం కార్య క్రమం అనంతరం అతిధులకు ఘనస న్మానం జరిగింది.క్రైస్తవ సోదరు లు ఈకార్యక్ర మంలో పాల్గొని ప్రతి ష్టామహోత్స వంను విజయవంతం గావించారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు జాతీయ రహదారి అంకిరెడ్డిపాలెం సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాసరావు పేటకు చెందిన ఆటో డ్రైవర్ చేరెడ్డి జగన్మోహనరావు (61) మృతి చెందాడు. జాతీయ రహదారి ప్రక్కన పూల బస్తాలను తరలించే క్రమంలో ఇతను ఆటో దిగి ఫోన్ మాట్లాడుతున్నాడు. అదే సమయంలో చిలకలూరిపేట నుంచి గుంటూరు వైపు వస్తున్న లారీ కంటైనర్ అదుపుతప్పి అతని ఢీకొంది. సంఘటనలో అక్కడే మృతి చెందాడు. నల్లపాడు స్టేషన్ ఎస్.ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అమరావతి పెన్షన్ కష్టాలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు అందించే అమరావతి పెన్షన్ను అందించేందుకు అధికారులు సిద్ధం చేశారు పంచాయతీ కార్యాలయాల వద్ద అమరావతి పెన్షన్ అందజేస్తామని తెలియజేశారు ప్రతి ఒక్కరు పది గంటలకల్లా పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని అమరావతి పెన్షన్ తీసుకోవాలని అన్నారు శనివారం ఒక్కరోజు మాత్రమే అమరావతి పెన్షన్ ఇస్తామని అధికారులు చెప్పటంతో పెద్ద ఎత్తున అమరావతి లబ్ధిదారులు అక్కడికి చేరుకున్నారు అయితే 12 గంటల వరకు నగదు జమ కావటంతో అమరావతి నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు ఆందోళనకు దిగారు ఒకపక్క ఎండ వేడిమిని తట్టుకోలేక ఎప్పుడు ఎప్పుడు అమరావతి పెన్షన్ అందిస్తారు తెలియక అధికారులపై లబ్ధిదారులు అసహన వ్యక్తం చేశారు 12 తర్వాత నగదు బ్యాంకు నుండి నుండి రిలీజ్ కావడంతో అమరావతిలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.

# కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన వైసీపీ : టీడీపీ నాయకులు



మాచర్ల, మేజర్ న్యూస్: కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదామని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు అన్నారు. మాచర్ల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణ అధ్యక్షుడు కొమెరా దుర్గారావు, క్లస్టర్ ఇంచార్జ్ షేక్ అన్వర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ లో డైరెక్టర్లను చైర్మన్ ను నియమిచ్చి కనీసం వారికి కుర్చీ కూడా కేటాయించలేదని అన్నారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా ఎన్ని రూపాయలు రుణాలు మంజూరు చేశారని ప్రశ్నించారు. టిడిపి హయాంలో కార్పొరేషన్ ద్వారా యువత ఆర్థికంగా బలోపేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ కార్పొరేషన్లకు సబ్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి షేక్ అన్వర్, యునుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు,లాలా కృష్ణ, బాలశివిరి, పాపమ్మ, పచ్చిపాల అనురాధ, సంబోజు వేణు,కోమటి వీరు, భీమవరపు శ్రీనివాసరావు, కొమెర అనంతరాములు, షేక్ మౌలాలి, మంజుల వెంకటేశ్వర్లు,కొమెర శివ, బాదం భాయ్, దెరంగుల చెన్నకేశవులు, మంజుల అంజి,పుర్రు కొండ, తిక్క కొండలు, గంగుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందన



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: ఈ నెల 1,2,3,4 వ తేదీలలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో 36వ జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టులో మాచర్ల పట్టణం సెయింట్ అన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఏ. కార్తిక్, ఎం బోపెంద్ర, వై.పార్థసారథి లు తమ అద్భుతమైన ఆట ప్రదర్శనతో ఆంధ్రప్రదేశ్ జట్టు గోల్డ్ మెడల్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ రాయల్ మేరీ, వ్యాయామ ఉపాధ్యాయుడు కుమార్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి మెమొంటోను అందజేశారు. విద్యార్థులను అభినందించిన వారిలో ప్రతాప్, సంతోష్, వినేష్, వెంకట్, రత్న ప్రకాష్, ప్రసాద్, నాగేశ్వర రావు, శౌరాజు, ప్రేమ్, మధురవాణి, చైతన్య, మణికంఠ, మరియు విద్యార్థి, విద్యార్థినులు ఉన్నారు.

# క్యాంపస్ సెలక్షన్ కు 23 మంది న్యూటన్స్ విద్యార్థులు ఎంపిక

మాచర్ల, మేజర్ న్యూస్: మాచర్ల మండల పరిధిలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఈ నెల 3 వ తారీఖున చెన్నై కు చెందిన టీవీఎస్ సుందరం ఫాస్టనర్స్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్ నందు 23 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ జగదీశ్వర్ రెడ్డి, టిపిఓ డి రామ్మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ



తెనాలి,మేజర్ న్యూస్: తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు టీబీ యూనిట్ ఆవరణలో కోహెన్స్ వారి సహకారంతో టీబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.రాధిక చేతుల మీదగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు మందులతోపాటు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి రాకుండా తగ్గించవచ్చని తెలిపారు. త్వరలో పెద్దవారికి బీసీజి వ్యాక్సిన్ అందుబాటులో వస్తుంది గనుక అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేర్లను సచివాలయంలోని ఏఎన్ఎం దగ్గర నమోదు చేసుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ సిబ్బంది రవికుమార్, లక్ష్మీ, భార్గవి, దిలీప్, పావని పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేడు ఉగాది కవి సమ్మేళనం

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ : ఉగాది పండుగను పురస్కరించుకొని నేడు వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి చెన్నకేశవరావు, పందిరి నరసింహారావు తెలిపారు. మాచర్ల పట్టణంలోని స్థానిక కోదండరామ దేవాలయంలో ఉదయం 10 గంటలకు కవి సమ్మేళనం కార్యక్రమం జరుగుతుందన్నారు. రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్నట్లు రామకృష్ణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు ముప్పవరపు గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన30 మంది కవులను ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, సాహితి అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# బేషరతుగా క్షమాపణలు చెప్పాకే జగన్ పల్నాడులో అడుగుపెట్టాలి: జీవీ



వినుకొండ మేజర్ న్యూస్: మాటిచ్చి మోసం చేసిన పాపానికి పల్నాడు, వినుకొండ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పిన తర్వాతే ముఖ్యమంత్రి జగన్ ఈ గడ్డపై అడుగు పెట్టాలనీ తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. పల్నాడు జిల్లాకు తీరని అన్యాయం చేసిన జగన్ అసలు ఏ మొహం పట్టుకుని ఇక్కడకు వస్తున్నారని నిప్పులు చెరిగారు. ఈ నెల 13న బీసీ గర్జన సభ నిమిత్తం ముఖ్యమంత్రి జగన్ వినుకొండకు రానున్నారన్న సమాచారంతో శనివారం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. గడిచిన అయిదేళ్లుగా ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పల్నాడు ప్రాంతానికి తీరని ద్రోహం చేశారని అగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు ప్రాంతం కరవు తీర్చడం కోసం గోదావరి – పెన్నా అనుసంధానానికి నకిరికల్లు వద్ద శంకుస్థాపన చేసిన చంద్రబాబు రూ. 6 వేల కోట్ల నిధులు కూడా కేటాయిస్తే ఆ పథకాన్ని జగన్ అటకెక్కించారని వాపోయారు. ఈ రోజు ఆ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే గోదావరి నీళ్లు నకిరికల్లు వద్ద సాగర్‌లో కలిపితే జూన్‌లో ఇక్కడ పంటలు పండించేవారని , కృష్ణా నది నీటి కష్టాలకు కూడా పరిష్కారం లభించి ఉండేదన్నారు జీవీ. కొంతకాలంగా కృష్ణా జలాలు రెండేళ్ల వస్తే ఒక ఏడాది రావడం లేదన్న జీవీ పైన అనేక డామ్‌లు, ఆనకట్టలతో వరద సమయంలో తప్ప మిగిలిన రోజుల్లో చుక్క రావడమే గగనంగా మారిందన్నారు. ఈ ఏడాదే చూస్తే సాగర్ డ్యామ్ నిండలేదని, ఒక్క పంటకు కూడా నీళ్లివ్వలేక పంటలన్నీ ఎండిపోయాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు తలపెట్టిన గోదావరి – పెన్నా అనుసంధానం జరిగి ఉంటే పల్నాడు, ప్రకాశం ప్రాంతాలు సస్యశ్యామలమై ఉండన్నారు జీవీ. కానీ అది జరకపోవడం వల్ల పల్నాడు ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆ పాపం, ద్రోహం జగన్ రెడ్డిది కాదా? అని ప్రశ్నిచారు. శంకుస్థాపన చేసిన తర్వాక కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతులు కోసం రూ. 14 కోట్లు కట్టమంటే 14 రూపాయలు కూడా ఇవ్వక పోవడం మోసం, దగా కాదా? అని ప్రశ్నించారు. వంద పడకల ఆస్పత్రికి సంవత్సరం క్రిత వెల్లటూరు రోడ్డులో వంద కోట్లు ఇస్తామని ప్రకటించి వంద రూపాయలైనా ఇవ్వక పోవడాన్ని ఏం అనాలో చెప్పాలన్నారు. అలానే బొల్లాపల్లి చెరువుకు ప్రధానకాల్వ నుంచి నీటిసరఫరాకు పదికోట్లు ఇస్తామని 365 రోజులు గడిచినా 3 రూపాయలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఫలితంగా బొల్లాయిపల్లి సహా వినుకొండలోని అనేక మండలాల్లో గుక్కెడు తాగునీటి కోసం అల్లాడిపోతున్నాయని పల్నాడును అంతగా వంచించిన వ్యక్తి క్షమాపణలు చెప్పకుండా వినుకొండ గడ్డపై ఏ విధంగా అడుగు పెడతారన్నారు జీవీ. నైతిక విలువలున్న ఏ ముఖ్యమంత్రి అయినా ఇలా చేస్తారా అని తూర్పారబట్టారు. మైనార్టీ గురుకుల పాఠశాలకు నిధులు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం మోసం కాదా? మైనార్టీల కోసం స్థలం ఎందుకు కేటాయించ లేదో ఎమ్మెల్యే బొల్లా చెప్పాలన్నారు. దానికి పదికోట్లు ఇస్తామని పది రూపాయలు కూడా ఎందుకు విదల్చ లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి మోసాలపై ఎమ్మెల్యే బొల్లా ప్రశ్నించారా, వంద పడకల ఆస్పత్రికి వందకోట్లు, మైనార్టీ గురుకులానికి పదికోట్లపై సచివాలయం, సీఎం ఇంటికెళ్లి అడిగారా అని ప్రశ్నించారు జీవీ. మాట తప్పడం, మడమ తిప్పడం అలవాటు కాబట్టే వాటిపై చీమకుట్టినట్లు కూడా లేదని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి మాట తప్పితే ఎమ్మెల్యే ప్రశ్నించాల్సిన బాధ్యత లేదా సమాధానం చెప్పాలన్నారు. అందుకే ఇటువంటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు, ముఖ్యమంత్రి జగన్‌ను ప్రజలు క్షమించరన్నారు. పల్నాడు జిల్లా ప్రజల్ని ఇంత దగా, మోసం చేస్తారని ఏనాడూ ఊహించలేదన్నారు. అయిదేళుగా మాటివ్వడం, మడమ తిప్పడం ముఖ్యమంత్రికి పరిపాటైపోయిందన్నారు. తెలుగుదేశం నియోజకవర్గ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, షమీమ్ ఖాన్, పఠాన్ అయూబ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

# 10న సిద్ధం సభను విజయవంతం చేయండి- ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, కాసు మహేష్ రెడ్డి



గురజాల, మేజర్ న్యూస్ : ఈనెల 10వ తేదీన గురజాల నియోజకవర్గం లోని పిడుగురాళ్ల పట్టణంలో గల అయ్యప్ప స్వామి గుడి వద్ద జరగబోయే సిద్ధం సభను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి కోరారు. పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం పక్కన ఉన్న వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారి గురజాల నియోజకవర్గానికి వస్తున్న జగన్మోహన్ రెడ్డికి పల్నాడు అభిమానాన్ని ప్రత్యేకంగా చూపాలని, పల్నాడు చరిత్రలో నిలిచిపోయే విధంగా సిద్ధం సభ జరగనుందని, 3600 కోట్ల రూపాయలతో గురజాల నియోజకవర్గంలో నవరత్నాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోసారి ఆశీర్వదిస్తూ.... జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని వారు కోరారు. 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీల లో 99 శాతం పూర్తి చేసి.... ఓట్లు అడుగు తున్న మొట్టమొదటి పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రత్యర్థి మీద గెలిచినప్పుడు ఉన్న ఆనందం కంటే.... మీరు చేస్తున్నది తప్పు... మీ మార్గం తప్పుఇదిగో మా మార్గం చూడండి అని... మా మార్గంలో నడవండి అని మా మార్గంలోకి తెచ్చుకున్నప్పుడు రెట్టింపు ఆనందం కలుగుతుం దని అన్నారు. గురజాల నియోజకవర్గం లో ఏడవసారి పోటీ చేస్తున్నాను అని చెప్పుకునే యరపతినేని శ్రీనివాసరావు ఇప్పటివరకు ఎప్పుడు మేనిఫెస్టో ప్రకటించలేదని... 2019 ఎన్నికల్లో మీ మేనిఫెస్టో ప్రకటించడంతో మా దెబ్బకు భయపడి ఈసారి మేనిఫెస్టో ప్రకటించారని... కానీ గురజాల నియోజకవర్గానికి ఏం చేస్తారో చెప్పకుండా... ఐదేళ్లకు ఒకసారి మహిళలు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తామని చెప్పడం హాస్యస్పదం అన్నారు. సిద్ధం సభలో పెద్ద ఎత్తున ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ టిజివి కృష్ణారెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, ఎంపీపీలు కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వేముల చలమయ్య, నడికుడి మార్కెట్ యార్డ్ చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ కెబిఎస్ ప్రగతి కోటేశ్వరరావు, నాయకులు హనిమిరెడ్డి, జక్కాసత్యం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గురజాల మండల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

గురజాల, మేజర్ న్యూస్ : ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు గా గుదెలక్ష్మినారాయణ, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురజాల పట్టణంలో స్థానిక శ్రీనివాస కళ్యాణమండపంలో శనివారం మండల ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సినియర్ పాత్రికేయులు నారాయణ భట్ల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నూతన కార్యవర్గ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాల మండలం లో ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు తమ నూతన అధ్యక్షుడిగా గుదెలక్ష్మినారాయణ, కార్యదర్శి గా కొత్తపల్లి శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడుగా షేక్



అబ్దుల్ రహిమ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనటట్లు తెలిపారు.కార్యవర్గ సభ్యులగా షేక్ సైదా, షేక్



అబ్దుల్ గని, బండి రవి, పోటు జోస్నాబాబు, కేతిరెడ్డి బాలకృష్ణరెడ్డి,మక్కేనరాఘవా,దేవండ్ల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేద్దాం... మనల్ని మనం కాపాడుకుందాం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రైతే రాజు... రైతు దేశానికి వెన్నెముక... రైతు లేనిదే మానవాళి మనుగడ లేదు. ఎన్నో ఏళ్ళుగా ఇలాంటి మాటలు వింటూనే ఉన్నాం. ఇవన్ని అక్షర సత్యాలే. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈ మాటలు రైతుకి మింగుడుపడటం ఒకింత కష్టమే. అందుకు కారణం సకాలంలో వర్షాలు లేకపోవడం. ప్రకృతి వైపరీత్యాలు, ఆధునిక వ్యవసాయ విధానం తదితర కారణాలెన్నో... ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఒక చక్కటి మార్గంను ఎంచుకున్నారు. జొన్నలగడ్డ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రైతులు అందరూ పీ.ఎం.డి. ఎస్ నవధాన్యాలు సాగు చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికి ప్రకృతి వ్యవసాయం ఏకైక పరిష్కారం. రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచే బృహత్తర ఆశయంతో రాష్ట్రప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పేరుతో రైతు సాధికార సంస్థ ద్వారా ఒక వినూత్న పథకాన్ని రుపొందించడం జరిగింది. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించే ఈ లాభసాటి వ్యవసాయం భూసార పరిరక్షణకు కూడా ఎంతో దోహదం చేస్తుంది. వర్షాభావ పరిస్థితులను మరియు ప్రకృతి వైపరీత్యాలను కూడా తట్టుకోగల శక్తి ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యం. విష రసాయన రహిత ఆహార ఉత్పత్తుల ను సమాజానికి అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించే శక్తి కూడా ఒక ప్రకృతి వ్యవసాయానికే ఉంది. గత రెండేళ్ళుగా క్రింద ప్రకృతి వ్యవసాయ విధానం అవలం బిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మందికి పైగా రైతులు లబ్ది పొందుతున్నారు. ఈ పద్ధతిని అవలంబిం చడం వల్ల రైతులు ఆర్థికంగా ఎదగటమే కాకుండా తమ పంట పొలాలను సస్యశ్యామలం చేసుకుంటూ సమాజానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహార ఉత్పత్తులను అందిస్తున్నారు. తద్వారా వాతావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించడానికి దోహద పడుతున్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంపై రైతులు ఎలాంటి సందేహాలు అక్కర లేకుండా మీ సొంత గ్రామాల్లోనే, మీ పక్క పొలాల్లోనే ఈ పద్ధతులు పాటిస్తున్న రైతులను గమనించాలి. మీ చెంతలోనే ఎన్నో సాక్ష్యాధారాలున్నాయి. ప్రకృతి వ్యవసాయం లాభసాటిది అని చెప్పడానికి ఎన్నో ఉదాహరణలు మరెన్నో అనుభవాలు ఉన్నాయి. రైతన్నలారా... మీరు ఒక్క క్షణం ఆలోచించండి. అవగతం చేసుకోండి. ఆచరించండి. రైతే రాజు అయ్యే రోజు మరెంతో దూరంలో లేదు. అందుకు మీరు చేయవలసిందంతా ఒక్కటే ప్రకృతి వ్యవసాయ విధానం గురించి తెలుసుకోవడం. పాటించడం అది మరెవ్వరి చేతుల్లోనూ లేదు. మీ చేతుల్లోనే ఉంది. ప్రకృతి వ్యవసాయం చేయడానికి మీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోంది. ప్రకృతి వ్యవసాయంలో విశేష అనుభవం పొందిన రైతులను రైతు శిక్షకులు (సీ ఆర్ పి మరియు సీ ఏ)లుగా గ్రామాలలో పెట్టి రైతులకు స్వయంగా వారే ప్రకృతి వ్యవసాయంపై సమగ్ర అవగాహన కల్పిస్తారు మరియు సేద్యానికి కావలసిన వస్తువులను తయారు చేయిస్తారు. పికో ప్రాజెక్టర్ ద్వారా రైతులకు పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం పై ఎన్నో వీడియో చిత్రాలు, ఉత్తమ ఆచరణీయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం జరిగే గ్రామాలలో ప్రకృతి వ్యవసాయానికి కావలసిన ఆవు పేడ, ఆవు మూత్రంతో తయారయ్యే ఉత్పత్తులు, ఇతర వస్తువులు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి రైతులచేత నడపబడే షాప్లను (ఎన్ పి ఎం షాప్) ఏర్పాటు చేసింది. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులందరినీ ఒక గొడుగు కిందకు తీసుకురావడానికి రైతులతో రైతు సంఘాలను ఏర్పాటు చేస్తుంది. అంతేకాక గ్రామంలో ఉన్న మహిళా సంఘాలతో కలిసి రైతుల భార్య, భర్తలతో కలిసి ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలని దానిని అమలు చేయడానికి కావలసిన సహకారం అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. రైతు ప్రకృతి వ్యవసాయం వైపు ఒక అడుగు వేస్తే ప్రభుత్వం పది అడుగులు వేయడానికి సిద్ధంగా ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ విధానం పట్ల దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఆసక్తి కనబరుస్తున్నాయి. ప్రపంచ దేశాలు కూడా ఈ విధానం వైపు ఆకర్షితమౌతున్నాయి. గాలిలో కర్బన శాతాన్ని తగ్గించి వాతావరణ పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం ఒక చక్కటి పరిష్కారంగా ప్రపంచ దేశాలన్ని గుర్తిస్తున్నాయి. ఎన్ ఎఫ్ ఏ ఉమాదేవి, ఝాన్సీ లక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

# జై భారత్ నేషనల్ పార్టీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా వరికుంట రోశయ్య



పెదకాకాని మేజర్ న్యూస్ : జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ జై భారత్ నేషనల్ పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఎమ్మెల్యే అభ్యర్థుల్ని 48 మందిని అలాగే ఆరు పార్లమెంటు స్థానాల అభ్యర్థుల్ని ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేమూరు వినకొండా మాచర్ల తెనాలి పొన్నూరు నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటించడం జరిగింది. జై భారత్ నేషనల్ పార్టీ తరపున పొన్నూరు నియోజకవర్గానికి ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన వరికుంట రోశయ్యని పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోశయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో నా మీద నమ్మకం ఉంచి నన్ను అభ్యర్థిగా ప్రకటించిన జేడి లక్ష్మీనారాయణ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి నియోజకవర్గంలో జై భారత్ నేషనల్ పార్టీ అభివృద్ధి పదంగా ముందుకు తీసుకెళ్తానని కచ్చితంగా పనిచేసే విధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటాను ఏదైతే జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టో ఉందో ఆంధ్రప్రదేశ్లోని ప్రతి నియోజకవర్గాన్ని ఒక అభివృద్ధి కేంద్రంగా మారుస్తామని పేర్కొన్నారు రాష్ట్రంలో జై భారత్ నేషనల్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ఉపాధి ప్రతి పంచాయతీకి మధ్యతరహా పరిశ్రమలు ప్రతి నియోజకవర్గానికి ఒక భారీ పరిశ్రమ కొత్తగా పట్టణ ఉపాధి హామీ పథకం అమలు నాణ్యమైన రోడ్లు నిర్మాణం రోడ్లు భద్రత చట్టం అమలు చేయడం జరుగుతుంది అలాగే ప్రతి గ్రామపంచాయతీకి సంవత్సరానికోటి రూపాయలు గ్రాంటు తీసుకొస్తామని మాటిస్తున్నాం పెట్రోల్ డీజిల్ పై రాష్ట్ర పన్ను తగ్గించే విధంగా ప్రణాళికలు చేస్తున్నాం ప్రతి మండలంలో వంద పడకల ఆసుపత్రి వంతపడకల వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తాం ప్రతి కుటుంబానికి 10 లక్షల జీవితం భీమ ఏర్పాటు చేయబోతున్నాం మహిళ చేతుల్లో మద్యపానం నిషేధం వారు వద్దంటే వద్దు విధానం అమలు ప్రతి సంవత్సరం నియోజకవర్గ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించటం సొంత ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక కంకర నిర్మాణం స్థలం వద్దకే సరఫరా చేయటం వృద్ధులకు విద్యార్థులకు దివ్యాంగులకు గర్భిణీలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రతి మండలంలో ప్రభుత్వం మెడికల్ స్టోర్స్ వివాదరహిత గ్రామాలకు కోటి రూపాయల గ్రాండ్ ఆడపిల్లల కాస్తిగా టేకు ఎర్రచందనం చెట్లు ప్రతి ఇంటికి వాటర్ ప్యూర్ ఫయర్ డోక్రా సంఘాల కార్పొరేషన్ నెలవారి మేళాలు మహిళలకు పారిశ్రామిక తీర్చిదిద్దడానికి ప్రత్యేక రాయితీలు పట్టణానికి 50 ఎకరాల డంపింగ్ యార్డ్ వ్యర్థాల నుంచి సంపద సృష్టి మురికినీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్న ఇలా ఎన్నో ఇంకా ఎన్నో అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నియోజకవర్గ ప్రజలు గెలిపిస్తే అనేక సంక్షేమ కార్యక్రమాలు తోపాటుగా అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడంలో ముందుంటామని అక్రమ సంపాదన కోసం వందల కోట్లు పెట్టి నియోజకవర్గ ప్రజలను కొనడానికి సిద్ధమవుతున్న పరిస్థితి ప్రజలు గమనించి ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తనను గెలిపించాలని టార్చిలైట్ గుర్తుపైన మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గం ప్రజలని కోరారు



# మొక్కజొన్న పొలాలను పరిశీలించిన లాంఫారం శాస్త్రవేత్తలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని వీర్లపాలెం ,తుమ్మపూడి గ్రామాల్లోని మొక్కజొన్న పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు శనివారం పరిశీలించారు . మైకో కంపెనీకి చెందిన ఎంఆర్ ఏం 40 65 మొక్కజొన్న విత్తనాలు నాటి నష్టపోయామని రైతు చేసిన. ఫిర్యాదు మేరకు మొక్కజొన్న పొలాలను పరిశీలించారు .లాంపారం శాస్త్రవేత్తలు డాక్టర్ పుష్పరేణి డాక్టర్ జి. రామచంద్రరావు తెనాలి ఏడిఏ .ఉషారాణి దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి పి. శిరీష పాల్గొని మొక్కజొన్న పొలాలను పరిశీలించారు.

# దుగ్గిరాల గ్రామంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలో దుగ్గిరాల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో. పసుపులేటి గణేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు, కొంగర జోగేంద్ర ప్రసాద్, అమ్మినేని సిద్దయ్య నాయుడు, దానబోయిన చంద్రశేఖర్ ,యార్లగడ్డ కృష్ణకుమారి ,వెంకటేశ్వర రెడ్డి ,అల్లం చెట్టి నాగరాజు పాటిబండ్ల రాజారావు ,కొలగాని రాధాకృష్ణ నాగరాజు ,ఎల్లయ్య ,సిద్దు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల పదివేల పని దినాలు పూర్తి చేయాలి



మాచవరం,మేజర్ న్యూస్ : మాచవరం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ సంవత్సరం అకాడమిక్ ఇయర్లో రెండు లక్షల పదివేల పనితనాలను పూర్తిచేయాలని డ్రామా పీడీ జోసెఫ్ కుమార్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్ తో టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనికి వస్తానన్న ప్రతి ఒక్కరకు జాబ్ కార్డు అందజేయాలని ఆయన అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు కేటాయించిన టార్గెట్ ను పూర్తి చేయాలని లేని పక్షంలో వారి పనితీరును ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ప్రస్తుత వేసవికాలం దుష్ట్య ఉపాధి హామీ కూలీలకు కల్పించవలసిన మౌలిక వసతులను కల్పించాలని ఆయన అన్నారు. ఉపాదా మీ కూలీలకు వేతనం పడేవిధంగా ఉదయం సాయంత్రం సమయాలలో పని చేసుకునే అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి సురేంద్రబాబు, ఏపీవో వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కూటమికి ఓటేస్తే రిజర్వేషన్ వద్దనుకున్నట్టే



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడుకు ఓటేస్తే బిజెపి కి వేసినట్టేనని, రిజర్వేషన్లు ముస్లిం మైనార్టీ వర్గాలు వదులుకున్నట్టేనని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు వివరించారు . శనివారం ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ముందుగా మసీదులో ముస్లిం మత పెద్దలు , స్థానికులతో కలిసి ప్రత్యేక నమాజులో పాల్గొన్నారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ముస్లిం సామాజిక వర్గానికి చేసిన మేలును గురించి అంబటి వివరించారు. వైయస్సార్సీపి ముస్లిం లు మూల స్తంభాలని,మీ సామాజిక వర్గానికి నాలుగు ఎమ్మెల్సీలు ఇచ్చిందని, ప్రస్తుత ఎన్నికల్లో ఏడు స్థానాలు కేటాయించారని వారందరి విజయానికి పార్టీ కష్టపడి కృషి చేస్తుందని వివరించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లింలకు రాజకీయంగా నిరాదరణకు గురయ్యారని వివరించారు. మాట నిలబెట్టుకుని జగన్మోహన్ రెడ్డిని గెలిపించి, సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని వారిని అభ్యర్థించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, మాదల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

# రచ్చబండలో గ్రామ సమస్యలను తెలుసుకున్న నారా లోకేష్



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని రే వేంద్రపాడు గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రచ్చబండలో పాల్గొన్నారు .రచ్చబండ కార్యక్రమానికి వచ్చిన లోకేషను పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. మహిళలు తిలకాలను దిద్ది హారతులు పట్టారు. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ముఖ్యంగా గ్రామంలో రోడ్లు ,డ్రైనేజీ సచివాలయం ఏర్పాటు కమ్యూనిటీ హాలు నిర్మాణం ఇండ్ల స్థల పట్టాలు తదితర అంచాలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు .ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అధికారంలో లేనప్పటికీ తన సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నానన్నారు . మంగళగిరి నీఅభివృద్ధి చేయ డమే. ధ్యేయంగా పనిచేస్తున్నానని లోకేష్ అన్నారు. గత పది సంవత్సరా లు గా రెండు కుటుంబాలే నియోజకవర్గం లో అధికారంలో ఉంటూ అభివృద్ధి చేయలేదని సమస్యలను గాలికి వదిలేసారని లోకేష్ దుయ్యబట్టారు . స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డిని నియోజకవర్గ ప్రజలు రెండు పర్యాయలు గెలిపించా రని కానీ నామమాత్రం కూడా నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదని రోడ్ల దుస్థితిని గాలికి వదిలేసారు అన్నారు . రేవేంద్రపాడు బ్రిడ్జి పై దృష్టి పెట్టలేదని పెదవుడ్లపూడి హై లెవెల్ ఛానల్ ఊసే లేదని అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు నుపట్టించుకోలేదని డ్రైనేజీని గాలికి వదిలేసారని అభివృద్ధి అంటూ ప్రజలను ఊరించడం తప్పక నియోజకవర్గానికి చేసిన సేవలు ఏమీ లేవని లోకేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత ,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, నందం అబద్దయ్య ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపు లేటి శ్రీనివాసరావు ,వాసిరెడ్డి శ్రీనివాసరావు, పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ , గద్దె వాసు, కొరటాల సురేష్, యే మినేని కోటేశ్వరరావు, కే. జస్వంత్ . కే సంనేని వాసు బాబు, రవి ,అశోక్, వల్లూరు నరసింహారావు, మధుబాబు యేళ్ల జయలక్ష్మి, ఇంటూరు శ్రీనివాసరావు, తిరుపతి మణికంఠ, శివయ్య, పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి "ప్రజాగళం" సభకు భారీ ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలో "ప్రజా గళం" కార్యక్రమములో బాగంగా శనివారం తాలూక సెంటర్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొని అద్భుతమైన ప్రసంగాన్ని అందించే వేదిక పసుపు జెండాలతో కార్యకర్తలు, అభిమానులతో నిండిపోయింది. పల్నాడు జిల్లా, సత్తెనపల్లి, పెదకూరపాడు, గుర జాల, నరసరావుపేట తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పసుపు జెండాలను చేతబూని జై చంద్రన్న... జై జై చంద్రన్న... అంటూ నినాదాలు చేసుకుంటూ సభా వేదిక వద్దకు వచ్చారు. రాత్రి 7 గంటలకు క్రోసూరులో సభ ముగించుకొని బయలుదేరిన చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలు రహదారులు వెంట బారులు తీరి ఉన్నారు. క్రోసూర్ నుంచి సత్తెనపల్లి వరకు దాదాపు 18 కిలోమీటర్లు దూరం వరకు కార్యకర్తలు చంద్రబాబు వెంట ర్యాలీలో ద్విచక్ర వాహనాలు, జీపులు, కార్లు వందల సంఖ్యలో వెళ్లాయి. ఈ 18 కిలోమీటర్లు రోడ్ షో నిర్వహించారు. పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ ప్రజా గళానికి తరలిరావడం విశేషం. చంద్రబాబు రాకతో సత్తెన పల్లి పట్టణం పసుపు మయ మైయింది. ఇదిలా ఉండగా సత్తెనపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు భోజనశాలలు ఏర్పాటు చేశారు. రాజుపాలెం, ము ప్పాళ్ళ, నకరికల్లు మండ లాల నుంచి వచ్చిన కార్యక ర్తలకు స్థానిక చెక్కపోస్టు వద్ద ఉన్న ఈద్గాలో భోజనాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సత్తెనపల్లి పట్టణం, రూరల్ ప్రాంతాలకు చెందిన వారికి శరభయ్య గ్రౌండ్లో ఏర్పాటు చేశారు. కాగా ముఖ్య అతిథులకు పార్టీ కార్యాలయం వద్ద, వెంకటేశ్వర గ్రాండ్ వద్ద ఏర్పాటు చేశారు. గత ఏడాది మే నెలలో సత్తెన పల్లికి విచ్చేసిన చం ద్రబాబు నాయుడు, మరలా ఇప్పుడు "ప్రజాగళం" పేరుతో నిర్వహిస్తున్న సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించడం విశేషం. నారా చంద్రబా బునాయుడు, పార్టీ ముఖ్య నేతలకు సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అపూర్వ స్వాగతం పలికారు. మొత్తం మీద సత్తెనపల్లి తాలూకా సెంటర్లో నిర్వహించిన ప్రజాగలం కార్యక్రమం పూర్తి విజయవంతమైంది. పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఎల్లినేడి లక్ష్మీ తులసి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 250 మంది మహిళలు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఉన్న ప్ల కార్డులను, జెండాలను చేతబూని ప్రజాగళం సభా వేదిక వద్దకు తరలివచ్చారు.

**పణిదం గ్రామం నుండి భారీ ర్యాలీ.**

మండల పరిధిలోని పణిదం గ్రామంలో మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సత్తెనపల్లి లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ల ఉమ్మడి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం సభ,రోడ్ షో కు వందలా సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, బైకులు, వివిధ వాహనాలలో బయలుదేరి వెళ్లారు. ఆయా వాహనాలకు మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నిమ్మగడ్డ పూర్ణయ్యలు జెండాను ఊపి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ పణిదం గ్రామం నుండి సత్తెనపల్లి తాలూకా సెంటర్లలో వున్న సభా ప్రాంగణం వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలకు మద్దతుగా నినాదాలు చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు స్పష్టం చేశారు.

# జగనన్నకు అండగా ఉందాం



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : పేదల అభివృద్దే ధ్యేయంగా, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన జగనన్నకు అండగా ఉందామని మహిళా నాయకురాలు అంబటి విజయలక్ష్మి అన్నారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళ నేతలతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే ఇంటి వద్దకు పాలన, ఇంటింటా సంక్షేమం కొనసాగుతాయన్నారు. ప్రజలు జగన్ వైపే ఉన్నారని, వారు డిసైడ్ అయ్యారని వివరించారు. వాలంటీర్ల వ్యవస్థను కూటమి నేతలు అంతా కలిసి కక్షపూరితంగా వ్యవహరించడం దారుణ మన్నారు .వారి కక్ష సాధింపులతోనే వృద్ధులు ఇబ్బంది పడ్డారని వివరించారు. మీ కుటుంబానికి మేలు జరిగితేనే సత్తెనపల్లి నియోజకవర్గంలో అంబటి రాంబాబును, నరసరావుపేట పార్లమెంటుకు అనిల్ కుమార్ యాదవ్ నుగెలి పించి జగనన్నకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అరుగుల మీద కూర్చున్న వృద్ధులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు, పింఛన్లు అందుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ల వ్యవస్థ లేకపోవడంతో పింఛన్ కు ఏ విధంగా ఇబ్బంది పడ్డారో వృద్ధులు కన్నీటి పర్యంతమై వివరిస్తుండగా విజయ ఓదార్చారు. రానున్నది జగనన్న ప్రభుత్వమేనని, మీ ఇంటికే మళ్ళీ వాలంటీర్లు పెన్షన్ తీసుకొచ్చి వస్తారని వివరించి ధైర్యం ఇచ్చారు. కార్యక్ర మంలో అంబటి రాంబాబు తనయ మనోజ్ఞ , పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షు రాలు డాక్టర్ గీతాహసంతి, పలువురు మహిళా కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వార్డు నాయకులు వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు

# మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : అమరావతిః దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి, అన్ని విధాల ఆదుకుంటామని నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులతో యువనేత ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్రలో మాజీ సైనిక ఉద్యోగులు పడుతున్న కష్టాలు స్వయంగా గమనించా. నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు సెక్యూరిటీ విభాగంలో మన రాష్ట్రానికి చెందినవారే ఎక్కువగా ఉన్నారు. దేశరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసిన మాజీ సైనికులను అన్నివిధాల ఆదుకుంటాం. మాజీ సైనిక ఉద్యోగులు క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శనం. మంగళగిరి అభివృద్ధిలో ఎక్స్ సర్వీస్ మెన్ కీలక బాధ్యతలు వహించాలని లోకేష్ కోరారు.

**యువనేత దృష్టికి మాజీ సైనికుల సమస్యలు**

మాజీ సైనిక ఉద్యోగులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి వస్తూ... మాజీ సైనిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయాలని కోరారు. మాజీ సైనిక ఉద్యోగులకు హక్కుగా



ఇవ్వాల్సిన 175 గజాల ఇంటి స్థలం కేటాయింపు అమలుకావడం లేదన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సైనిక కాలనీలు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలో మాజీ సైనిక ఉద్యోగులకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సైనికులకు ఇచ్చే భూమి విషయంలో మూడేళ్ల నిబంధన సడలించాలని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. చనిపోయిన మాజీ సైనికుల కుటుంబానికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఉద్యోగాల్లో వయస్సు పరిమితిని పెంచాలని కోరారు. పొరుగు రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్ర మాలను అధ్యయనం చేసి మాజీ సైనికులను ఆదుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

**పన్నుల భారం తగ్గించి వ్యాపారులకు అండగా ఉంటాం**

జగన్ పాలనలో పన్నుల భారంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెంచిన పన్నులను తగ్గిస్తామని లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండల పరిషత్ కాంప్లెక్స్ లీజు దారులు యువ నేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. కాంప్లెక్స్‌లో 40 ఏళ్లుగా దుకాణాలు నిర్వహిస్తున్నా మని, తమ లీజును కొనసాగించాల ని విజ్ఞప్తి చేశారు. 58 షాపుల్లో 24 షాపులు మాత్రమే కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయన్నారు. తమపై పన్నుల భారం తగ్గించాలని కోరారు. కాంప్లెక్స్ లీజుదారులు భయపడాల్సిన పనిలేదని, వారికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలరించిన స్వరకల్పన అవధానము




గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేది కపై శనివారం జరిగిన స్వరక ల్పన అవధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అవధానిగా ప్రముఖ సంగీత విద్వాంసులు స్వర వీణాపాణి నిర్వహించగా పృచ్ఛకులుగా ప్రముఖ సాహితీవేత్తలు గోళ్ళ నారాయణరావు, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ వెన్నా వల్లభరావు, డాక్టర్ ఉమా సాంబశివరావు, డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి, డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, డాక్టర్ అంచె విజయలక్ష్మి, పెద్ది సాంబశివరావు లు పాల్గొన్నారు. పృచ్ఛకులు ఇచ్చిన రచనలకు అప్పటికప్పుడు రాగాలను స్వరపరచి శ్రావ్యంగా ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. తబలాపై పి. బాలాజి వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా సాహితీవేత్తలను, అవధానిని ఘనంగా సత్కరించారు.

# పెదకూరపాడు లో ఐటి పార్క్ తెస్తాను: చంద్రబాబు నాయుడు



పెదకూరపాడు మేజర్ న్యూస్: పెద్ద పోరపాటు నియోజకవర్గంలోని కోసూరు మండల కేంద్రంలో విశేష జనావాహిని మధ్య ప్రజాగళం సభ నిర్వహించారు. ప్రజా గలం సభకు నియోజకవర్గంలోని ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం విశేషం. పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు ప్రమాణపాఠి శ్రీధర్ సభకు అధ్యక్షుగా వాయించగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెదేపా జనసేన భాజాప ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాకళన సభలో చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రములో యువత కు జాబ్ రావాలంటే సైకిల్ కీ ఓటు వెయ్యాలి అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు సంవత్సరం కు 4 లక్షల ఉద్యోగాలు. నిరుద్యోగ భృతికి 3 వేలు ఇస్తామనీ హామీ ఇచ్చారు. పెదకూరపాడులో ఐటి పార్క్ తెస్తామని స్కిల్ డెవలప్ కింద ఉద్యోగాలు ఇప్పిసామని పేర్కొన్నారు. అందరు కలిసి పని చేయాలని చెప్పిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం బిజెపి జనసేన కలిగిందని పేర్కొన్నా రు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లింలను గౌరవిస్తూ టోపీ ధరించి నమాజు చేశారు. తెలుగుదేశం పార్టీలో ముస్లింలకు పెద్దపీట వేసాం అన్నారు. సంపద సృష్టించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ప్రతి అడ బిడ్డ కు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు 1500 వందలు ఇస్తామన్నారు. ప్రతి మహిళకు 3 సిలిండర్లు ఫ్రీ మహిళల కు బస్ ఫ్రీ నేనే డ్రైవర్ అని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ట్యాప్ వేసి మంచి నీరు అందిస్తామన్నారు. పెన్షన్ లో సియం శవ రాజకీయాలు చేసాడని ఆరోపించారు. సచివాలయం ఉద్యోగస్తులతో పెన్షన్ లను ఇంటి వద్దకే అందిస్తాం అన్నారు. ఏప్రిల్ నుండే పెంచేనా పెన్షన్ లను అందిస్తామని చెప్పారు. %వీతీజుం% కు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం మాదిగలను ఆదుకుంటాం అన్నారు. ఇసుకాసురుడు ఎమ్మెల్యే శంకర్రావు 300 ఇంటి స్థలాల్లో ఎక్కువ రేటుకు అమ్మడం తెలంగాణ మద్యం డోర్ లేవరీ చేస్తున్నాడని ఆరోపించారు. తమ్ముల జోలికి వస్తే భవిష్యత్తు లో వడ్డీకి వడ్డీ ఇస్తాను... తమాషా లు వద్దు చండశాసుడ్ని అని హెచ్చరించారు. నంబూరు శంకర్రావు ను తెలుగుదేశం పార్టీలోకీ చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు. కొమ్మలాపాటికి ఎమ్మెల్సి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తెదేపా భాజపా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోనెపూడి గ్రామంలో యాదవులందరూ టీడీపీ వైపే



నరసరావుపేట మేజర్ న్యూస్ : నరసరావుపేట మండలం గోనెపూడి గ్రామంలో యాదవులంతా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నారని యాదవ సాధికార సమితి సభ్యుడు కడియం కోటి సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనిల్ కుమార్ యాదవ్ ఎంపరాల నాగయ్య ఇంట్లో కూర్చుని అతని ఇంట్లో లేకపోయినా అతని కోసం వేచి చూసి అతను వచ్చాక బలవంతంగా వైసీపీ కండువా మెడలో వేశారన్నారు. కండువాలు బలవంతంగా మెడలో వేసినంత మాత్రాన యాదవులు లొంగిపోరన్నారు. ఎంపరాల నాగయ్య మళ్లీ చదలవాడ అరవింద బాబు,లావు శ్రీ కృష్ణదేవరాయల సమక్షంలో గౌరవంగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పించుకున్నారని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేటకు చేసింది ఏమీ లేదని అనిల్ నెల్లూరులో పనికిరాని చెత్తని ప్రజలు అసహ్యించుకుంటే నరసరావుపేట వచ్చి పడ్డారని ఎద్దేవా చేశారు.పల్నాడు ప్రజల కోసం నువ్వు ఏమి సాధించావని మీసాలు మెలేస్తున్నావో,ఏమి సాధించావని తొడలు కొడుతున్నావో నరసరావుపేట ప్రజలకు చెప్పాలన్నారు.భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఇస్తే భారీ నోటి పారుదల శాఖ మంత్రిగా పేరు తెచ్చుకొని యాదవుల పరువు రాష్ట్ర వ్యాప్తంగా తీశావని కోటి సుబ్బారావు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయంలో కోడెల శివప్రసాదరావు,నారా చంద్రబాబు నాయుడు హరిచంద్రపురం నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ను ప్రారంభించి భూసేకరణ పనులు పూర్తి చేస్తే భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉన్న అనిల్ కుమార్ యాదవ్ ఆ పనులు నిలిపివేసి పల్నాడు భూములను ఎడారి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రామచంద్రపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి ఉన్నట్లయితే గోదావరి నీళ్లతో పల్నాడు సస్యశ్యామలమై ఉండేదన్నారు.పోలవరం ఎంత పూర్తి చేసావంటే అసెంబ్లీలో వెకిలిగా మాట్లాడి యాదవ జాతి పరువు తీసాడన్నారు.జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడిగా ఉన్న కోటి సుబ్బారావు అనిల్ కుమార్ యాదవ్ యాదవ సామాజిక వర్గాన్ని వైసీపీలో చేర్చడానికి ఎక్కడ వేలు పెడితే అక్కడ అనిల్ కుమార్ యాదవ్ అసమర్ధ తను యాదవు లకు తెలియజేసి అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నా లను విఫలం చేస్తానన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా పల్నాడు ప్రజలకు అనిల్ చేసిం దేమీ లేదని అనిల్ కుమార్ ఓటమికి యాదవులంతా కలిసిక ట్టుగా కసిగా పని చేసి ఓడించాలని పిలుపునిచ్చారు.నరసరావుపేటలో ఓడిపోతే శాశ్వత రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న అనిల్ కుమార్ యాదవ్ మాటకు కట్టుబడి ఉండాలన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యం



పొన్నూరు మేజర్ న్యూస్ : సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని పొన్నూరు అసెంబ్లీ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు జరుగుతున్న ప్రచారంలో భాగంగావైఎస్ఆర్సిపి పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చేస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.పొన్నూరు పట్టణంలోని 18,19 వార్డులలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పొన్నూరు నియోజకవర్గ వైస్సార్సీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. వార్డులోని ప్రజలు పూలమాలలు పూలవర్షం హారతులతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియజేస్తూ తిరిగి ఆయన్ను ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ వారితో మమేకమై ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన రాష్ట్రంలో తిరిగి రావాలంటే వైయస్సార్ పార్టీ ను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి 25 సంవత్సరాల పాలనలో పొన్నూరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. తిరిగి ఇక్కడ పోటీ చేసే అర్హత కోల్పోయారన్నారు. సంఘం డైరీ ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికలలో లబ్ధి పొందేందుకు సంఘం డైరీ ద్వారా తాఇలాలు పంచే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో పెను మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని దగ్గర చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యారంగంలో నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను మెరుగుపరచడం తో పాటు ఇంగ్లీష్ విద్యను పేదలకు అందజేస్తూ కార్పొరేట్ దీటుగా పేద విద్యార్థులను తీర్చిదిద్దు తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు హయాంలో పేద బడుగు బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదన్నారు. కులం మతం పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతిష్టించేందుకు ప్రజలు నాగిన్ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో కొనసాగుతున్న చేరికలు



వినుకొండ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ప్రభంజనం ఖాయమని 2024 ఎన్నికల్లో వైసీపీ కుప్పం తో సహా 175 స్థానాల్లో గెలుపొందటం ఖాయమని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులుపై 40వేల ఓట్ల మెజార్టీతో తన గెలుపు ఖాయమైందని బ్రహ్మనాయుడు స్పష్టం చేశారు. వినుకొండ పట్టణం లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొల్లాపల్లి మండలంలోని అయ్యన్నపాలెం, మర్రిపాలెం, మేకలదిన్నె లతో పాటు ఈపూరు మండలం, ముప్పాళ్ళ గ్రామాలకు చెందిన సుమారు 200 కుటుంబాలు టీడీపీ నుండి వైసీపీలో చేరాయి. బొల్లా బ్రహ్మనాయుడు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యాక నాలుగేళ్లు కనిపించకుండాపోయిన టీడీపీ నాయకులు ఎన్నికలు సమీపిస్తుండటంతో పచ్చి అబద్ధాలు చెప్తూ, కట్టుకథలు అల్లుతూ ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. 2024 ఎన్నికల్లో జీవీ ఓడిపోయి ఇంటికి పోవటం, ఆయనకు వంత పాడుతున్న మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తిరిగి కాంగ్రెస్ పార్టీ లో చేరటం ఖాయమని వారు జోస్యం చెప్పారు.ఎవరి పక్క నుంటే వారి మెప్పుకోసం ప్రయత్నించటం మక్కెనకు బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. సీఎం జగనన్న ఒంటరిగా వస్తుంటే ఓటమిభయంతో కూటమిగా వస్తున్నారని, వినుకొండలోనూ తనను ఎదుర్కోలేక ఒకరికొకరు తోడు దొంగల్లా వస్తున్నారని, అబద్ధాలు, మోసాలతో గెలవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇంటికీ తిరిగినా, ఊరూరు తిరిగినా జీవీకి ఓటమి ఖాయమైందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మంచి మెజార్టీతో సీఎం జగన్ ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేసుకొనేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు పలు జాగ్రత్తలు పాటించాలి




తెనాలి,మేజర్ న్యూస్: ఆటో డ్రైవర్లు ఆటోను తన నియంత్రణలో ఉంచుకొని ఆటోలను నడపాలని డిఎస్పీ బి.రమేష్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో డివిజన్ లోని ఆటో డ్రైవర్లతో రోడ్డు ప్రమాదాల నివారణ వాటిపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల ఓవర్‌లోడింగ్,ప్రమాదకరమైన డ్రైవింగ్,రాంగ్ పార్కింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ ఆటోలో డీజే సౌండ్స్ వివరణ గురించి ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వన్,టూ,త్రీ పట్టణముల సిఐలు,రూరల్ ఎస్ఐ పాల్గొన్నారు.

# తుమ్మూరు కోట లో ఎన్నికల ప్రచారంలో బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం



రెంటచింతల మేజర్ న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వమే అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తోడ్పడుతుందని మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. రాత్రి మండలంలోని తుమృకోట, కొత్తగంగరాజుపల్లె గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలన్నా యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా తెదేపా ప్రభుత్వ వల్లనే సాధ్యమన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. వీరి వెంట పోట్ల సతీష్ వు. పున్నారావు జానీ పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులున్నారు.

## రెంటచింతల ప్రచారంలో తెదేపా నేత జూలకంటి శోభారాణి టీ తాగుతున్న దృశ్యం



రెంటచింతల మేజర్ న్యూస్ : రెంటచింతలలో శనివారం తెదేపా నేతలు ఎన్నికల ప్రచారం చేపట్టారు. మాచర్ల నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సతీమణి శోభారాణి ఆధ్వర్యంలో సుబ్బన్న తోట, రైలుపేట కాలనీలలో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు అందజేశారు. బ్రహ్మారెడ్డికి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మాచర్ల సెగ్మెంట్ను ఎవిధంగా అభివృద్ధి చేస్తారో కూడా ఓటర్ల విశదీకరిస్తూ న్నారు. రాజు టీస్టాల్ వద్ద టీ తాగి కాలనీ వాసుల లను అడిగి తెలుసుకున్నా రు ఈ కార్యక్రమంలో మర్రి రాజ్ కుమార్ , అచ్చయ్య, పూర్ణయ్య, జోజిబాబు, సుమంత్ రాజారెడ్డి ,రామకృష్ణ లక్ష్మారెడ్డి, ఇన్నారెడ్డి సిద్ధయ్య, దానయ్య, జోజిరెడ్డి, లక్ష్మి తన్నీరు అంజి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి తోనే సంక్షేమం



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం నెహ్రూనగర్ ఫైర్ స్టేషన్ సచివాలయం పరిధిలో ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ప్రజలు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంటింటికి వెళ్లి గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తనను మరో మారు ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు జగనన్న పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబంలో లబ్ధి చేకూరిందన్నారు. కూటమి అంటూ ప్రతిపక్షాలు ప్రజలకు మాయ మాటలు చెప్పడానికి సిద్ధమయ్యారన్నారు. ఎన్ని కూటములు, ఎన్ని జెండాలు కలిసి వచ్చినా ప్రజలు వారిని నమ్మరని, ప్రజల మద్దతు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే ఉన్నదని, ప్రజల ఆశీస్సులతో మరోమారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, రామాంజి రెడ్డి, గట్ల అరుణ కోటిరెడ్డి, బాలస్వామి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మరుమాముల శ్రీనివాస శర్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డి, హైట్ వీరారెడ్డి, కొండా రఘురాం రెడ్డి, మల్లికార్జునరావు, అనంతరావమ్మ, మరియమ్మ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారం చేశారనే నెపంతో ఆర్టీసీ ఉద్యోగి ఆర్. శ్రీను సస్పెండ్



వినుకొండ మేజర్ న్యూస్: వైసిపికి అనుకూలంక ఎన్నికల ప్రచారం చేశారనే నెపంతో వినుకొండ ఆర్టిసి డిపో ఉద్యోగి ఆర్.శ్రీను ను సస్పెండ్ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్ఎంయు కార్మిక సంఘం నాయకులు, కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత ఆర్ శ్రీను. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎనలేని కృషి చేశారు. వైసిపి ప్రభుత్వం ఆర్టీసీని విలీనం చేసి ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో వైసిపి పాలన పట్ల విశ్వసనీతగా ఉన్నారు. ఆర్. శ్రీనుకు ఆర్టీసీ కార్మిక ఉద్యోగుల్లో వస్తున్న ఆదరణ, వైసిపి ప్రభుత్వం పట్ల అనుకూలతను జీర్ణించుకోలేని కొందరు వినుకొండ వైసీపీ అభ్యర్థి బోల్లా బ్రహ్మనాయుడుకు అనుకూలంగా ఎన్నికల ప్రచారం చేశారంటూ ఉద్యోగ విధులనుండి తొలగించారు. అయితే ఉద్యోగిగా ఉన్న ఆర్ శ్రీనివాసరావు ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నానన్న విషయాన్ని మరచి ఆర్టీసీ అంటే, కులమత రాజకీయాలకతీతంగా ఉండాల్సిన ఉద్యోగి ఒక పార్టీకి కొమ్ముకాస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

# స్వేచ్ఛగా ఎన్నికలను నిర్వహించే బాధ్యత ఎస్పీలదే



నరసరావుపేట మేజర్ న్యూస్ : త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఎస్పీలపైనే ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. ఇందుకై వీరిరువురూ సమన్వయం, ఓర్పుతో వ్యవహరిస్తూ సమస్యలపై సమగ్ర అవగాహనతో తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెట్లు, పోలీస్ కమిషనర్లతో ఆయన మీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పల్నాడు జిల్లా నుంచి ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు . ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలుపర్చే అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటు వంటి హింసకు, రీపోలింగ్కు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్ట మైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. గోవా, హర్యానా నుండి అక్రమంగా లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యక్తులు రూ.50 వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తుచేయాలని, వ్యాపారులు, సాధారణ పౌరుల విషయంలో ఆచితూచి అడుగువేయాలని, వారిని ఎటు వంటి ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని, ఇందుకై రాష్ట్ర మంతా ఒకే విధానాన్ని అనుసరించేలా త్వరలో ఎస్.ఓ.పి.ని రూపొందించి కమ్యునికేట్ చేయనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటి ప్రచారానికై ముందస్తుగా పొందాల్సిన అనుమతి విషయంలో తగిన వివరణకై భారత ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపడమైనదని, అయితే ఈ అంశంలో తగిన వివరణ అందేలోపు ఇంటింటి ప్రచారానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని సంబందిత ఆర్.ఓ.కు మరియు సంబందిత పోలీస్ స్టేషన్ కు ఇస్తే చాలు అనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకును నియమించిందని, వీరే ఎన్నికల సంఘానిక కళ్లు, చెవులు వంటి వారని, వీరు నేరుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో పనిచేస్తుంటారన్నారు. ప్రత్యేక సాధారణ పరిశీలకులు, ప్రత్యేక వ్యయ పరిశీలకు ఇప్పటికే రాష్ట్రానికి వచ్చి పలు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. రాష్ట్రంలో చేస్తున్న ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో వీరు సంతృప్తి చెందేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని, తమ కార్యాలయం నుండి పంపించే ఫిర్యాదులపై జిల్లా స్థాయిలోనే సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలని ఆదేశించారు. తదుపరి చర్యల కోసం తగు ఆదేశాలు జారీ చేయాలని తమ కార్యాలయం నివేదిక పంపొద్దు అని స్పష్టంగా సూచించారు. వీడియో కాన్ఫరెన్సు ముగింపు సందర్భంగా రాష్ట్ర పోలీస్ నోడల్ అధికారి మరియు అదనపు డిజిపి (లా %డ% ఆర్డర్) శంక్రబ్రత బాగ్చీ మాట్లాడుతూ ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా రాష్ట్ర పర్యటన సందర్భంగా చేసిన పలు సూచలను డి.ఇ.ఓ.లకు, ఎస్పీలకు వివరించారు. రూ.10 లక్షలకు పైబడి జప్తుచేయబడిన నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువుల సమచారాన్ని ఎప్పటి కప్పుడు ఐ.టి. అధికారులకు తెలియపర్చాలన్నారు. ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీల నోడల్ అధికారులతో తరచుగా సమావేశమై గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై నిఘాను పటిష్టపర్చాలన్నారు. లిక్కర్, డ్రగ్స్ రవాణా చేసే కింగ్ పిన్లపై తగు చర్యలు తీసుకోవా లన్నారు. రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ ల్లో కూడా నిఘాను మరింత పటిష్టపర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమిళనా డు జిల్లాలో మోడల్ కూడా పండగ తీరు చెక్పోస్టుల వద్ద తనిఖీలు ఫామ్స్ పెండింగ్ విషయాలపై కూల %శీ% కుశంగా గా వివరించారు . మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రిపోర్టులను ఎప్పటికప్పుడు నివేదిక రూపంలో పంపడం జరుగుతున్నదని తెలిపారు. సి -విజిల్ యాప్ అమలును వివరించారు. వాలంటీర్లు జిల్లాలో 304 మంది స్వచ్చందంగా విధులు నుండి తొలిగారని అదేవిధంగా రెగ్యులర్ ఎంప్లాయిస్ మీద అవసరమైన చర్యలు తీసుకో వడం జరిగింది అని వివరించారు. ఈ కార్యక్రమం లో సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారి వినాయక %శీ%, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేసిన ఘోరాలకు ప్రజాకోర్టులో జగన్ శిక్ష ఎదుర్కోక తప్పదు: జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ చేసిన ఘోరాలన్నింటికీ ప్రజాకోర్టులో శిక్ష ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో తీవ్ర విషాదం నింపిన పింఛను మరణాలన్నీ సీఎం జగన్, అధికార వైకాపా హత్యలే అని ఆవేదన వ్యక్తం చేశారు జీవీ. శనివారం స్థానికంగా వినుకొండ 27వ వార్డులో జీవీ ఆంజనేయులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. చిరు వ్యాపారులతో మాట్లాడి ఆదాయం, ఖర్చు వివరాలు తెలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా దుస్తులు ఇస్త్రీ చేసి ఆకట్టుకున్నారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం వాలంటీర్లను పక్కన పెట్టమని చెప్పింది గానీ, మిగిలిన ప్రభుత్వ వ్యవస్థల్ని ఉపయోగించుకోవద్దని ఎక్కడ అనలేదన్నారు. అలాంటప్పుడు 1.34లక్షల మంది వరకు ఉన్న గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో, మిగిలిన రెవెన్యూ యంత్రాంగంతో వృద్ధులు, వికలాంగులకు ఇంటికే పింఛన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అందుకే జరిగిన పరిణామాలన్నీ చూస్తే ఇంటికే పింఛను పంపిణీ చేసే అవకాశం ఉన్నా కావాలనే కుట్రలు చేశారని స్పష్టమవుతోందన్నారు జీవీ. శవరాజకీయాలే పునాదులుగా ఎదిగిన పార్టీ అన్న మాటని మరోసారి నిజం చేస్తూ కుట్రపూరితంగా వేసవి ఎండల్లో అవ్వాతాతల ప్రాణాల్ని బలిపెట్టారని నిప్పులు చెరిగారు. ఇదే సమయంలో కొందరు వృద్ధుల సాధారణ మరణాలను కూడా పింఛన్ల కారణంగానే అని చెబుతూ నీచమైన రాజకీయాలు చేస్తోన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు జీవీ. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి ఆ పదవులకే కళంకం తెచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్రెడ్డి ఈ దారుణాలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు జీవీ. అంతేకాక ముఖ్యమంత్రి, సీఎస్లపై హత్యానేరం కింద కేసులు పెట్టాలన్నారు. ఇలాంటి వ్యక్తుల్ని శాశ్వతంగా రాజకీయాలు, ప్రభుత్వ వ్యవస్థలకు దూరంగా ఉంచేలా నిషేధం పెట్టాలన్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే పట్టణ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని చెప్పారు. తన చివరి శ్వాస వరకు వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నాగశ్రీను రాయల్, తెలుగుదేశం నియోజకవర్గ పరిశీలకుడు మానుకొండ శివప్రసాద్, నాయకులు పటానాయక్ ఖాన్, షమీమ్ ఖాన్, గంధం కోటేశ్వరరావు, గట్టుపల్లి శ్రీను, రాంబాబు, సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన కపిల్వాయి విజయ్ కుమార్



నరసరావుపేట మేజర్ న్యూస్ : రాష్ట్ర గోల్డ్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్ చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం సత్తనపల్లి నియోజకవర్గం క్రోసూరు లో నిర్వహించిన ప్రజాగళం సభలో కపిలవాయి విజయ్ కుమార్,న్యాయవాది చిన్నప్ప రెడ్డి చేరారు.